



**మహిళ చదువుకుంటేనే దేశం అభివృద్ధి**


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి




# ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

## సిపిఐ జాతీయ సమితి సభ్యుడు, మాజీ ఎంఎల్ఎ పల్లా వెంకట్‌రెడ్డి




**ప్రజాపక్షం/దేవరకొండ :** నిరంతరం ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేసేది కమ్యూనిస్టులు అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎంఎల్‌ఏ పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. ఇటీవల కాలంలో ఎంఎల్‌ఏ కోటాలో ఎంఎల్‌సిగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎంఎల్‌ఏ పల్లా వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో ఎన్నికల ఒప్పందం కుదిరించుకొని ఎన్నికల్లో సిపిఐ ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గం నుండి పోటీ చేయడం జరగిందని, ఆ ఒప్పందం ప్రకారమే రెండు ఎంఎల్‌ఏలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి మునుగోడు నియోజకవర్గానికి చెందిన నెల్లికంటి సత్యంకు ఎంఎల్‌సి పదవి ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఎంఎల్‌సీ పదవితో ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సకల జనుల సమస్యల పరిష్కారం కోసం శాసన మండలిలో గొంతు వినిపించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేపించడానికి పనిచేస్తామన్నారు. గత పది ఏళ్లుగా శాసనసభలో, శాసన మండలిలో పేదల పక్షాన మాట్లాడే గొంతుక కమ్యూనిస్టులు లేకపోవడం వల్ల ప్రజా సమస్యలు పరిష్కరించలేదని నేడు శాసనసభలో ఎంఎల్‌ఏ సీపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావుతో పాటు మండలిలో సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఇద్దరు పేదల పక్షాన బలమైన వాణి వినిపిస్తారన్నారు. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎస్‌ఎల్‌బిసి, డిండి ఎత్తిపోతల పథకం, బ్రహ్మణ వెల్లెంల ప్రాజెక్టుతో పాటు మూసి పరివాహక ప్రాంతంలోని కాల్వలు పూర్తి చేయడంలో గత ప్రభుత్వం ఏడు ఎనిమిది సంవత్సరాల కాలం పాటు మాటలతో కాలం గడుపుతూ నిర్లక్ష్యానికి గురిచేశారని విమర్శించారు. గత ప్రభుత్వం ప్రాజెక్టుల పూర్తి కోసం సాంకేతికపరమైన అనుమతులు తీసుకొని పూర్తి చేయాలని లేని పక్షంలో ప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించి అవసరమైతే పోరాటాలు చేస్తామన్నారు.

### ప్రజల గొంతుకగా మండలిలో ప్రశ్నిస్తా.....ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం

రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నాకు ఇచ్చిన అవకశంతో మండలిలో ప్రజా గొంతుకగా ప్రశ్నిస్తానని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాటి నుండి నేటి వరకు పీడిత తాడిత అనగారిన వర్గాల పేద ప్రజల పక్షాన కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని అన్నారు. నల్గొండ జిల్లా నుండి రావి నారాయణరెడ్డి, బొమ్మగాని ధర్మబిక్షం, రామచంద్రరెడ్డి, కమలాదేవి, బీమిరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, ఉజ్జిని నారాయణరావు, గుర్రం యాదగిరి రెడ్డి లాంటి యోధులు ప్రజా ప్రతినిధులుగా ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. యోధానుయోధుల అనుభవాలు వారిస్ఫూర్తితో జిల్లాలో కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కమ్యూనిస్టులకు పదవి కాదు వచ్చిన పదవితో బాధ్యతగా పనిచేస్తారని ఆ అవకాశం తనకు రావడం సంతోషకరమని అన్నారు. జిల్లాలో ప్రజా సమస్యలతో పాటు కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సన్మాన కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, సినియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, జిల్లా సహాయ కార్యదర్శులు శ్రవణ్‌కుమార్, పల్లా దేవేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు వీరస్వామి, నర్సింహా, ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, పల్లె నర్సింహా, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, కొర్ర రాంసింగ్, జిల్లా సమితి సభ్యులు బుచ్చిరెడ్డి, కనకాచారి, కేశవరెడ్డి, వెంకటయ్య, అచ్చయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, బాబురావు, విజేందర్ రెడ్డి, శైలేష్, రంగారెడ్డి, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయలు, మురళి కృష్ణ పాల్గొన్నారు.

## సంకెళ్ళ మైసమ్మ అమ్మవారి జాతరకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలం ఇంద్రియాల గ్రామంలో నేటి నుండి ఆదివారం వరకు జరిగే శ్రీశ్రీశ్రీ సంకల మైసమ్మ అమ్మవారి బోనాల జాతరకు అవ్వాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి దేవాలయ చైర్మన్ ధర్మకర్తలు గురువారం ఆహ్వానాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ, టింగిల్ కార్ వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ ఉడుతల సాయిరామ్ యాదవ్, చింతల రామకృష్ణ, బద్దం రాజేశ్వర్, ఎర్ర లక్ష్మ ణ్, ఎర్ర విక్రమ్, బోయిని రాజు యాదవ్, గుగులోత్ శ్రీహరి, వంగేటి జంగారెడ్డి, పెద్దిరెడ్డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యతతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

### ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య




## రూ. 6వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం

### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్




**ప్రజాపక్షం/దేవరకొండ:** సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నెల్లికంటి సత్యం ఎంఎల్‌ఏ కోటా ఎం ఎల్‌సిగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికై మొట్ట మొదటి సారిగా దేవరకొండ సిపిఐ పార్టీ తరుపున ఏర్పాటు చేసిన అభినందన సభకు విచ్చేసిన సందర్భంగా గురువారం దేవర కొండ పట్టణం లోని సిపిఐ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించిన దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ బాలునాయక్ మాట్లాడుతూ కామ్రేడ్ నెల్లికంటి సత్యం ఎంఎల్‌ఏ కోటా ఎంఎల్‌సిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అభినందనీయం అని అన్నారు. ప్రజా సేవలో అత్యుత్తమంగా రాణించాలని ఆకాంక్షించారు. సమాజంలో బడుగు, బలహీన వర్గాలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో సమాన వాటా కోసం 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు ప్రవేశపెట్టడం గర్వకారణం అని అన్నారు. దేవరకొండ నియోజకవర్గ రైతాంగానికి సాగునీరు అందించడమే నా ప్రధాన లక్ష్యం అని, త్వరలో దేవరకొండలో ఉన్న 100 పడకల ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా మార్చబోతున్నాం అని అన్నారు.



## జిల్లేపల్లి వెంకటయ్య మృతి గ్రామానికి తీరనిలోటు

**ప్రజాపక్షం/మునగాల:** తాడ్వాయి గ్రామానికి చెందిన జిల్లేపల్లి వెంకటయ్య మృతి గ్రామానికి తీరని లోటు అని బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య అన్నారు. గురువారం మండల పరిధి లోని తాడ్వాయి గ్రామంలో జిల్లేపల్లి వెంకటయ్య దశ దినకర్మలో 50 కేజీల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లేపల్లి శ్రీనివాస్, సొంపంగు గోపి, బాలకృష్ణ, కొండమీది గురవయ్య, సురేష్, దానియేలు, కోట నాగరాజు, సాంబయ్య, శ్రీని వాస్, పవన్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి, బిసి బిల్లుల ఆమోదంపై హర్షం




**ప్రజాపక్షం/అనంతగిరి:** బిసి రిజర్వేషన్‌తో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లులకు అసెంబ్లీలో ఏకగ్రీవం ఆమోదం తెలిపినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వ హించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బిసి, ఎస్సీ వర్గీక రణ ఆమోదంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీనాయకులు బుర్రా పుల్లారెడ్డి, చుండూరు వెంకటేశ్వరరావు, గునుకుల గోపాల్‌రెడ్డి, జొన్నలగొడ్డ కోటేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, ముత్తి నేని కోటేశ్వరరావు, బుర్ర నర్సిరెడ్డి, ధారావత్ రామ, జ్ఞానేందర్‌రెడ్డి, రవినాయక్, రాఘవరెడ్డి, రామకో టయ్య, వేదాంతరావు తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకే సాధ్యం

**ప్రజాపక్షం/అనంతగిరి:** ఎమ్మార్పీఎస్ 30 సంవత్స రాల సుధీర్ఘకాల పోరాటం ఫలితంతో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించబడిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు కుటుంబరావు, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు ఆకారపు కొండలు అన్నారు. గురువారం అనంతగిరి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం అసెం బ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తపల్లి వినోద్, నకిరేకంటి సుందర్‌రావు, సైదమ్మ, ఉదయ్, జాన్‌మార్క్. మంద ప్రేమ్, శ్రీను, రవి వెంకటరమణ, మాదాసు హోసన్న తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం



**ప్రజాపక్షం/కోదాడ:** కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు, ఎస్సీ వర్గీకరణ చేస్తూ అసెంబ్లీలో ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కోదాడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు జరుకుపుకున్నారు. గురువారం కోదాడ పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు బిసి నాయకులు, దళిత సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పాలా భిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయ కులు మాట్లాడుతూ సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, 30 సంవత్సరాలుగా వర్గీక రణ కోసం పోరాడుతున్న మాదిగల కలను నేరవే ర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మినారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ పార సీతయ్య, ఎర్నేనిబాబు, పిసిసి ప్రచార కమిటి రాష్ట్రకోఆర్డినేటర్ కెఎల్ఎన్ ప్రసాదు, మార్కెట్ కమిటి చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, వైస్ చైర్మన్ బషీర్, కందుల కోటేశ్వరరావు, చింతలపాటి శ్రీనివా సరావు, పాలూరి సత్యనారాయణ, ఆవుదొడ్డి ధన మూర్తి, చింతబాబు, ఈదుల కృష్ణయ్య పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో కోదాడ శ్రీస్కూల్ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/కోదాడ:** శ్రీనివాస రామానుజన్ జయం తిని పురస్కరించుకొని ఎస్ఆర్ఎఫ్ పౌండేషన్ ఆధ్వ ర్యంలో హైద్రాబాద్‌లో జరిగిన మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో కోదాడ పట్ట ణానికి చెందిన శ్రీస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల కరస్పాండెంట్ వేదాం తరావు తెలిపారు. రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు నైనిక్, నాల్గవ ర్యాంకు ఎండి అబ్దుల్ రెహమాన్, సిహెచ్ లిఖిల్‌ప్రీతివ్ లు సాధించారు. జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు పి.సాయిసూరజ్, రెండవ ర్యాంకు ఏ.పూజశ్రీ, మూడవ ర్యాంకు పి. ఆశ్వాద్, ఎండి రిదామోహన్ ప్రతిభ కనబర్చారు. రాష్ట్ర,జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో అవార్డుల ప్రధా నోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఆదాయపు పన్ను కమి షనర్ జీవల్‌లాల్ లావిడియా చేతుల మీదుగా అవా ర్డులు అందుకున్నట్లు తెలిపారు. గురువారం పాఠశా లలో అవార్డులు అందుకున్న విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు వేళాయే



**ప్రజాపక్షం/మునగాల :** మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, న్యూప్రజ్ఞా పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు పక డ్బందిగా నిర్వహించడానికి అన్ని చర్యలు చేపట్టినట్లు మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు తెలి పారు. 13 ప్రభుత్వ పాఠశాలలు, 3 ప్రైవేట్ పాఠ శాలు మొత్తం 16 పాఠశాలలకు చెందిన 309 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఇందులో 154 బాలురు,155 మంది బాలికలు పరీక్షలు రాయనున్నారు. పరీక్షల నిర్వహ ణకు గానూ 20 మంది ఇన్విజిలేటర్లును, ఇద్దరు ఛీఫ్ సూపరిండెంట్ లను, ఇద్దరు డిపార్ట్‌మెంటల్ ఆఫీస ర్లను నియామకం చేశారని తెలిపారు. పరీక్షా కేంద్రా ల్లో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాటు చేశామన్నారు. . పరీక్ష కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఇతరులను అనుమతించ కుండా 144 సెక్షన్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అమ లు చేయనున్నట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు మండల విద్యాధికారి తెలిపారు.

# భగత్ సింగ్ వర్ధంతి సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఈనెల 23న నేరేడు చర్ల పట్టణంలో జరిగే స్వాతంత్ర సమరయోధుడు కామ్రేడ్ షహీద్ భగత్ సింగ్ 94వ వర్ధంతి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వాస పుల్లయ్యలు అన్నారు. గురువారం పట్టణంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, పిడిఎస్‌యు, పివైఎల్ ఆధ్వర్యంలో నిర్వ హించే సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లు తమ ప్రాణా లను తృణపాయంగా విడిచారన్నారు. వారి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలంతా హిందు మతోన్మాద ఫాసిస్ట్ శక్తులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కులం, మతం, అంటూ ప్రజలను రెచ్చగొడుతూ 85శాతం ఉన్న హిందువులను 15శాతం ఉన్న మైనార్టీలపై రెచ్చగొడుతూ ఓటు రాజకీయం చేస్తూ 85శాతం హిందువులపై ధరల భారాన్ని మోపి నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జజిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు అంబటి భిక్షం, జయరాజు, గోగుల వీరబాబు, సూరం విజయ్ రెడ్డి పాల్గొన్నారు.





## పిచ్చుకలను అంతర్జాతీయ పక్షిగా గుర్తించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** పిచ్చుకలను అంతర్జాతీయ పక్షిగా గుర్తించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు గోలి పద్మ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరి షత్ బాలుర పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ ఆధ్వ ర్యంలో పిచ్చుకల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం రోజులను గుర్తు చేసుకుంటే పిచ్చుకలుల మన ఇళ్ళలో ఇంటి వాసాల లోపల చెట్లకు గుళ్లు కట్టుకొని వాసం ఉండేవని అన్నారు. చిన్న చిన్న పురుగులు తింటూ రైతులకు మేలు చేస్తూ మన ఇంటి చెరిగిన బియ్యం గింజ లను, పప్పుధాన్యాలను తిని కిచకిచ ర ఆగాలతో ఆనందపరుస్తూ జనాల్లో కలిసిపోయే పక్ష ఏదైన ఉందంటే అది పిచ్చుకనే అన్నారు. సిజిఆర్ జిల్లా కోఆర్డీనేటర్ మామిడి శంకర్, మెంటర్ టీచర్ విశ్వజ్ఞ చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ప్యాడ్లు, పన్నెలు, జామెట్రీ బాక్సులు పంపిణీ



**ప్రజాపక్షం/మునగాల:** విద్యార్థులు భయాన్నీ వీడి పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ట్రినిటి పాఠశాలలో సూర్యాపేట చార్లెట్ చారిటబుల్ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జాటోతు డేవిడ్‌రాజు ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఫ్యాడ్లు, పెన్నులు, జామెంట్రి బాక్సులను ఎస్ఐ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ శ్రీనివాసరెడ్డి, చార్లెట్ చారిట్రబుల్ పౌండేషన్ అధ్యక్షులు డేవిడ్‌రాజు, జాతీయ మానవ హక్కుల సమైఖ్య మీడియా ప్రతినిధి దుర్గం ప్రభాకర్, జనరల్ సెక్ర టరీ జాటోతు శేఖర్, పాఠశాల కరస్పాండెంట్ జానకి, వనజ, ప్రిన్సి పాల్ ముల్లంగి జాకబ్‌రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో అసమానతలను తక్షణమే సవరించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జె ట్‌లో అసమానతలు ఉన్నాయని తక్షణమే వాటిని సవరించాలని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్‌లో జరిగిన ఆ పార్టీ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. జనాభాలో 56శాతం ఉన్న బిసిలకు కేవలం బడ్జెట్‌లో 11వేల కోట్లు కేటాయించడం ఏ మేరకు శాస్త్రీయమని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు నిధులను కేటాయించలేదన్నారు. 2025 మే 21 నుండి 2026 మే 21 వరకు సూర్యాపేట జిల్లా ఏపూరు ముద్దు బిడ్డ ఎంసిపిఐ వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణ యించచినట్లు తెలిపారు. మే 12న వరంగల్ జిల్లాలో ఓంకార్ స్మారక స్థూపం ఉన్న మచ్చాపుర్ వద్ద శతజయంతి ఉత్సవ ప్రారంభ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు వామపక్ష, ప్రజాస్వా మిక శక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, వరికుప్పల వెంకన్న, మట్టయ్య, కుమారస్వామి, హంసారెడ్డి, మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశీ, ఏపూరి సోమన్న, నక్క శ్రీను పాల్గొన్నారు.





## ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని వస్తాకొండూరు గ్రామానికి చెందిన సుంకరి మహేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. నిరుపేద కుటుంబమయిన మహేష్ కుటుంబానికి మహేష్ 2009 పదవ తరగతికి చెందిన తోటి స్నేహితులు మహేష్ కుటుంబాన్ని పరామర్శించి రూ. 8500 ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పూర్ణచందర్, ఉపాధ్యాయుడు సోమన్న, నరేష్, రాములు, రాజమల్లు, రాజు, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మనోధైర్యంతో పరీక్షలను రాయాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మనో ధైర్యంతో పరీక్షలను రాయాలని కొండమల్లేపల్లి మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు గురువారం ఒక ప్రకటనలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు సూచించారు. కష్టంతో కాకుండా ఇష్టపడి పరీక్షలు రాయాలని అన్నారు. ప్రణాళిక ప్రకారం చదివి మంచి మార్కులు తెచ్చుకొని పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని అన్నారు. లక్ష్యంతో చదివి జీవితంలో స్థిరపడడానికి పదవ తరగతి పునాధి లాంటిదని అన్నారు. విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఎగ్జామ్ సెంటర్‌ను రద్దు చేయాలి

**ప్రజాపక్షం/హుజూర్ నగర్:** శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పదవ తరగతి పరీక్ష సెంటర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటి జెఏసి నేత సోమగాని నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్‌డిఓ కార్యాలయంలోని డిఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ముక్కుపిండి అధిక ఫీజులు వసూళ్లు చేస్తూ ప్రభుత్వానికి తప్పుడు లెక్కలు చూపిస్తున్నట్లు ఈనెల 11న ఆ సంస్థ కార్యాలయంలో ఆదాయ పన్ను అధికారులు దాడులు చేశారని అన్నారు. నల్లధనాన్ని పోగు చేసుకోని ప్రభుత్వ ఆదాయానికి గండి కోడుతున్న ఇలాంటి విద్యాసంస్థలకు పదవ తరగతి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం సరి కాదన్నారు. వెంటనే దీన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచ మానవహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు దార మనోహర్, కంజిమర్ ఫోరం డివిజన్ అధ్యక్షులు పందిరి యల్లారెడ్డి, గరిడేపల్లి మండల అధ్యక్షులు లింగయ్య, సామాజిక కార్యకర్త కృష్ణ పాల్గొన్నారు.



# పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/కోదాడ :** కోదాడ పట్టణంలోని 11 పరీక్ష కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు పకడ్బందిగా నిర్వహించడానికి అన్ని చర్యలు చేపట్టినట్లు మండల విద్యాధికారి సలీంషరీఫ్ తెలిపారు. గురువారం కోదాడ, అనంతగిరి మండలాలకు చెందిన 18 ప్రభుత్వ పాఠశాలలు, 27 ప్రైవేట్ పాఠశాలు మొత్తం 45 పాఠశాలలకు చెందిన 2084 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఇందులో 1286 బాలురు,798 మంది బాలికలు పరీక్షలు రాయనున్నారు. పరీక్షల నిర్వహణకు గానూ 132 మంది ఇన్విజిలేటర్లను, 44 మంది చీఫ్ డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లను అధికారులు నియామకం చేశారని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్ సౌకర్యం, బెంచీలు ఏర్పాటు చేశామన్నారు. ఆరోగ్య సంరక్షణకు ఒక ఎఎన్ఎం, పరీక్షా కేంద్రంలో హెల్త్‌కిట్టుతో సేవలందిస్తారని తెలిపారు. పరీక్ష కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఇతరులను అనుమతించకుండా 144 సెక్షన్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో



అమలు చేయనున్నట్లు తెలిపారు. కోదాడ పట్టణంలోని కోదాడ టాలెంట్ స్కూల్ (కెటిఎస్) అడ్రస్ భవాని నగర్‌గా హాల్ టిక్కెట్లో తప్పుగా ముద్రణ జరిగిందని, కోదాడ టాలెంట్ స్కూల్ (కెటిఎస్) విజయవాడరోడ్డులో ఉంటుందని సంబంధిత విద్యార్థులు గమనించాలన్నారు. పరీక్ష ఉదయం 9:30 నుండి 12:30 గంటల వరకు నిర్వహించబడుతుందని, ఎటువంటి ప్రశ్నపత్రాల లీకులకు ఆస్కారం లేకుండా సిసి కెమోరా నిఘా నీడలో తీయడము, క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. పరీక్షలు సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు మండల విద్యాధికారి తెలిపారు.

## జిల్లా ర్యాంకులు సాధించిన ఆదిత్య విద్యార్థులు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఇస్కాన్ వారు జనవరిలో నిర్వహించిన అతి పెద్ద భగవద్గీత వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్‌లో పట్టణానికి చెందిన ఆదిత్య పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి మొదటి, రెండు ర్యాంకులు సీనియర్, జూనియర్ విభాగంలో సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పాఠశాలలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్ధడంలో తాము ఎప్పుడు ముందుంటామన్నారు. జూనియర్ విభాగంలో జిల్లా మొదటి ర్యాంక్ సాధించిన ఎం.లాస్యప్రియా, రెండవ ర్యాంక్ సాధించిన జె.శివాని, సీనియర్ విభాగంలో జిల్లా




మొదటి ర్యాంక్ సాధించిన కె.నందిని, రెండవ ర్యాంక్ సాధించిన జి.అక్షయలను ఆయన అభినందించి బహుమతులు అందచేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరద కాల్వ ద్వారా సాగునీటిని అందించాలి



**ప్రజాపక్షం/ మాడ్గులపల్లి:** వరదకాల్వ ద్వారా సాగు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని కన్నెకల్, నారాయణపురం, దాచారం, మాడ్గులపల్లి, సీత్యాతండా గ్రామాల రైతులు వరదకాల్వపై ఆధారపడి పంటలను సాగు చేశారని, తీరా పంట చేతికొచ్చే సమయంలో ప్రభుత్వం వరదకాల్వ నీటిని నిలుపదల చేయడంతో వందలాది ఎకరాల్లో పంట నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు భయాందోళన చెందుతున్నారని వెంటనే స్పందించి వరదకాల్వ ద్వారా నీటిని అందించి రైతులను కోరారు. కార్యక్రమంలో పుల్లెంల శ్రీకర్, దేవిరెడ్డి మల్లారెడ్డి, సీతారాం రెడ్డి, భూపతిరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చారి, రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల అరెస్ట్...

వరదకాల్వ, డీ40కాల్వ ద్వారా రైతులకు సాగునీరు అందించాని మండల కేంద్రంలో ధర్నా చేసిన బీజేపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఇటికాల జాన్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల రైతులు వరదకాల్వ, డి40కాల్వ ద్వారా నీటిని అందించకపోవడంతో పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి సాగునీటిని అందించి ఎండిపోతున్న పంటపొలాలను కాపాడాలని కోరారు. బీజేపీ నాయకుల ధర్నాతో రహదారిపై కొద్ది సమయం వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

## ఉస్మానియాలో ఆంక్షలను ఎత్తివేయాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రమావత్ లక్ష్మణ్‌నాయక్ గురువారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్రాంతి జూనియర్, డిగ్రి కళాశాలలో జరిగిన ఎస్ఎఫ్ఐ కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందేమాతరం ఉద్యమం మొదలుకొని తెలంగాణ ఉద్యమం వరకు పోరాటాలకు కేంద్రంగా నిలిచిన ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామికంగా మార్చిందని అన్నారు. ప్రజా పాలన పేరుతో




నియంతృత్వంగా విధించిన సర్క్యులర్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ కళాశాల కమిటి నాయకులు శివ, సన్నీ, ఆరవింద్, వేణు, మహేష్, అనిల్, అజయ్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ సత్యం, పల్లా వెంకట్‌రెడ్డిని సన్మానించిన సిపిఐ నేతలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎమ్మెల్సీగా ఇటీవల ఎన్నికైన నెల్లికంటి సత్యం, సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డిని మిర్యాలగూడ నియోజకవర్గ సీపీఐ నేతలు గురువారం నల్లగొండ పార్టీ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందచేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన నెల్లికంటి సత్యం శాసనమండలిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గళం ఎత్తాలని అన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ మండల కార్యదర్శి ఎండి.సయీద్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వల్లంపట్ల వెంకన్న, దామరచర్ల, వేములపల్లి మండలాల కార్యదర్శులు ధీరావత్ లింగానాయక్, జిల్లా యాదగిరి, రైతు సంఘం జిల్లా సమితి సభ్యురాలు ఎర్రబోతు పద్మ, ఎస్‌కె.షమీం, అంజమ్మ, సులోచన, ప్రమీల తదితరులు ఉన్నారు.

## విశ్వావసు నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అర్చ పురోహిత సమైక్య ఆధ్వర్యంలో రూపొందించిన విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని జిల్లా వైదిక బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గుదే లక్ష్మీనర్సయ్యశర్మ, బ్రాహ్మణ అఫీషియల్, ప్రొఫెషనల్ జిల్లా అధ్యక్షుడు రాయప్రోలు మురళీమోహన్‌శర్మలు గురువారం శివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణలు సమిష్టిగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. వెనుకబడిన వారికి చేయూతనందించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద బ్రాహ్మణులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంఘం అభివృద్ధికి సమిష్టిగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు పైడిమర్రి ప్రసాద్‌శర్మ, కాటేపల్లి లక్ష్మీనరసింహామ్మూర్తి, బోయినపల్లి వెంకటరమణరావు, చిట్యాల శ్రీనివాస్‌శర్మ, పులి కృష్ణమూర్తి, రాధాకృష్ణశర్మ, బైరవభట్ల లక్ష్మీనారాయణశర్మ, నాగేంద్రశర్మ, అనంతకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

## సుదీర్ఘ ఉద్యమాల ఫలితమే వర్గీకరణ బిల్లు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమాల ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదం పొందిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకపంగు కాశయ్య అన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో గల రాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్‌ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. వర్గీకరణ బిల్లు ఆమోదానికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ, ఎమ్మెల్యేలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బొంగరాల వెంకటయ్య, ఎన్.శ్రీనివాస్, బొంగరాల మట్టయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, రాంబాబు, గోపి, గురుమూర్తి, లక్ష్మణ్‌కుమార్, నాగరాజు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఐ అనసూర్యపై చర్యలు తీసుకోవాలని వినతి

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల ఆర్ఐ అనసూర్యపై చర్యలు తీసుకోవాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్డీవోకు బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈసందర్భంగా భాజపా మండల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ రావుల మల్లేష్ మాట్లాడుతూ రైతుల నుండి వచ్చిన ఆదాయం మరియు రిజిస్ట్రేషన్ ఫౌతి విరాసత్ పంచనామా నివేదికలు గ్రామాలకు రాకుండా ఉండడం మరియు అగ్రికల్చర్ ఆదాయ ధృవీకరణను రైతులకు ఇవ్వకపోగా రిజిస్ట్రేషన్ ఫౌతి విరాసత్ ధరణి అప్లీకేషన్‌లను నిలిపి వేసి నిరుపేద రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ వారిపై దురుసుగా వ్యవహరిస్తూ, అసభ్య పదజాలంతో రైతులను ఇబ్బంది పెడుతున్న ఆర్ఐ అనసూర్యపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను జనప్రియా గార్డెన్‌లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు కలుసుకొని వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనంద పడ్డారు. పాఠశాలల ఉపాధ్యాయులు నేర్పిన విద్యా బుద్ధులతోనే జీవితంలో స్థిరపడ్డామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అలనాటి ఉపాధ్యాయులు మురళి, జయరాములు, బాల్‌రెడ్డి, బక్కయ్య, వెంకటనారాయణ, చంద్రయ్య, ఎన్‌విటి, కేవిటి, చంద్రమౌళి, పూర్వ విద్యార్థులు షేక్ లతీఫ్, అనిల్, వెంకటేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని బీసీ కులాలకు మరియు ఎస్సీ ఉప కులాలకు రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి బుధవారం మండల కేంద్రం పోచంపల్లి చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోలి పింగలి రెడ్డి, ఫోటోల శ్యామ్ గౌడ్, పంజాల రామాంజనేయులు గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, మాజీ ఎంపిటిసిలు గోలి నరేందర్ రెడ్డి, బండరాగమయ్య గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, గడ్డం బాల్‌రెడ్డి, చింతపట్ల దయానంద చారి, పంజాల పెంటయ్య గౌడ్, నారగోని మహేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో విశ్వసనీయత



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** చారిత్రాత్మక నిర్ణయాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెరిగిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్‌లు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం, రాజీవ్ యువ వికాసం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువకులకు 40 శాతం నుంచి 60 శాతం వరకు రాయితీ రుణాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన నేపథ్యంలో గురువారం మున్సిపాలిటీ కేంద్రంలో నేతాజీ చౌరస్తా వద్ద ఆ పార్టీ మండల పట్టణ అధ్యక్షుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముఖ్య నాయకులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఫ్లెక్సీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి ఉపాధ్యక్షులు పకీరు నర్సిరెడ్డి కాసుల అంజయ్య గౌడ్, శ్రీశైలం ఓబిసి, ఎస్సీ విభాగం అధ్యక్షులు ముక్తాల రమేష్ గౌడ్, నరసింహ పాల్గొన్నారు.

## యువత బెట్టింగ్, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి




**ప్రజాపక్షం/వలిగొండ :** మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి గోడపత్రికను ఎస్.ఐ యుగంధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత బెట్టింగ్‌లకు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి క్రికెట్ ఐపీఎల్ ఆటలు నడుస్తున్న సందర్భంగా యువత బెట్టింగ్లు, ఆన్లైన్ గేమ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. యువత ఆన్లైన్ గేమ్స్ ఆడి డబ్బులు పోగొట్టుకోవడమే కాకుండా తమ విలువైన ప్రాణాలను క్షణికావేశంలో తీసుకుంటూ కుటుంబాలకు శోకాన్ని మిగిలిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పెరబోయిన మహేందర్, బీసీ సంఘం జిల్లా నాయకులు సాయిని యాదగిరి, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్, మారోజు నరసింహాచారి, అయిలపాక స్వామి, గుంటోజు నరసింహ, బొడిగే సుదర్శన్ పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/బీబీనగర్ :** పదవ తరగతి వార్షిక 2024/25 సంవత్సరం పరీక్షల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇన్చార్జి ఎంఈఓ సురేష్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేటి నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఈ సంవత్సరము మొత్తం 720 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఈ పరీక్షల కోసం మండల కేంద్రంలో గల లిటిల్ బరడ్స్ ఉన్నత పాఠశాలలో 169 మంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 190 మంది మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో 171 మంది కిడ్స్ కింగ్డమ్ గ్రామర్ స్కూల్లో 190 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు వారి కోసం నాలుగు సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 9 గంటలకు తమ పరీక్ష కేంద్రాల వద్దకు హాజరుకావాలని ఆయన కోరారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీస్ హౌస్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పదవ తరగతి వార్షిక పరీక్షలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా పోచంపల్లి మండల వ్యాప్తంగా వివిధ ప్రైవేటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు 562 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కృష్ణవేణి హై స్కూల్ లలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చీఫ్ సూపరిండెంట్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలుర పాఠశాలలో 220, బాలికల పాఠశాలలో 155, కృష్ణవేణి పాఠశాలలో 187 మంది విద్యార్థులను అలాట్ చేశారు.

## మతిభ్రమించి మాట్లాడుతున్న కెటిఆర్

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అధికారం కోల్పోవడంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని టిపిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్ రావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండి అంజత్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కెక్కిరేణి శ్రీనివాస్‌లు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పది సంవత్సరాలు మంత్రిగా పని చేసిన కెటిఆర్ హుందాగా వ్యవహరించకుండా కాంగ్రెస్ నాయకులపై ఇష్టమొచ్చినట్లు ఆరోపణలు చేయడం విడ్డురంగా ఉందన్నారు. వెంటనే తన బాషను మార్చుకోవాలని హితవు పలికారు. పసలేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తే సహించేది లేదన్నారు. గత 15నెలలుగా రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతుందని గత బిఆర్ఎస్ పాలనలో దోచుకోవడం.. దాచుకోవడం తప్పా ప్రజల సంక్షేమాన్ని పట్టించుకున్న




దాఖలాలు లేవన్నారు. ఈ విషయం ప్రజలు గుర్తించే గత ఎన్నికల్లో కెసిఆర్ కుటుంబానికి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. తెలంగాణ ప్రత్యేక ర ఆష్ట్రం ఏర్పాటు కాకముందు మీ అస్తులు ఎంటో... ఇప్పుడు మీ ఆస్తులు ఎంటో ప్రజలకు తెలుసన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, చివ్వేంల మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.



## పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** చౌళ్ళరామారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 51 మంది విద్యార్థులకు గ్రామ మాజీ సర్పంచ్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా డైరెక్టర్ కొమ్మిడి శకుంతల ప్రభాకర్ రెడ్డి పరీక్ష ప్యాడ్లు ,పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి మన గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. అదేవిధంగా పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ.3016, రెండవ బహుమతిగా రూ.2016, మూడవ బహుమతిగా రూ.1016, అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, గ్రామస్తులు తోట నర్సిరెడ్డి, తలపాక శేఖర్, మందుల కిరణ్, తలపాక మహేష్, తోట నవీన్ కుమార్, కమ్మంపాటి నరేందర్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి బిల్లు ఆమోదం, ఎస్‌సి వర్గీకరణపై హర్షం వ్యక్తం

**ప్రజాపక్షం/మోటకొండూరు :** బీసీలకు 42 శాతం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు ఆమోదం తెలపడంతో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లును అమలు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ఆలేరు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఎరుకలి గణేష్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన బుదవారం మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపి పార్టీలు బీసీలను, ఎస్సీలను మోసం చేసినప్పటికీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని, చట్టబద్ధంగా బిసి బిల్లును, ఎస్సి వర్గీకరణ బిల్లులను ఆమోదింపజేసి కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి బీసీ, ఎస్సి ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

## కెటిఆర్‌కు ఘన స్వాగతం




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** తెలంగాణ రాష్ట్ర సమితి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సూర్యాపేటలో జరుగుతున్న విజయోత్సవ సభల్లో పాల్గొనడానికి వెళ్లిన తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకు గురువారం విజయవాడ హైవే పోచంపల్లి కొత్తగూడెం క్రాస్ రోడ్డు వద్ద ఆ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ వచ్చే నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోటపుష్పలత మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాత్కలింగస్వామి, ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం, ప్రధాన కార్యదర్శి చిలువేరు బాల నరసింహ, మాజీ కౌన్సిలర్ గుండు మండల ఉపాధ్యక్షుడు పర్వతం అశోక్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకానికి దరఖాస్తు

**ప్రజాపక్షం/యాదాద్రి :** 2024/25 విద్యా సంవత్సరానికి గాను అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకము (ఏఓవిఎన్) క్రింద ఎస్సి కులములకు చెందిన అర్హులైన విద్యార్థినీ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులకు ఉపకార వేతనముల కొరకు దరఖాస్తు చేసుకొనుటకు తేది. 20.03.2025 నుండి 19.05.2025 లోగా ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి డికె.వసంతకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు ఈ వెబ్ సైట్ ద్వారా hups://telanganaepass.gov.in దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# పది పరీక్షలకు అంతా సిద్ధం

**ప్రజాపక్షం/చిట్యాలః** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 21న ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు చిట్యాల మండలంలో అధికారులు అంతా సిద్ధం చేశారు. మండలంలోని 10 ప్రభుత్వ, 6 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 466 మంది బాలబాలికలు పరీక్షలు రాయనున్నారు. ఇందులో అధికంగా 269 మంది బాలురు ఉండగా 197 మంది బాలికలున్నారు. ఏపూర్, చిన్నకాపర్తి, చిట్యాల, గుండ్రాంపల్లి, పెద్దకాపర్తి, ఉరుమడ్ల, వనిపాకల, వట్టిమర్తి, వెలిమినేడు గ్రామాలలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన బాలురు 148, బాలికలు 117 మొత్తం 265 మంది పరీక్షలు రాయనుండగా, చిట్యాలలోని ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బాలురు 121, బాలికలు 80 మొత్తం 201 మంది పరీక్షలలో రాయనున్నారు. ఇందుకు గాను చిట్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రీన్ గ్రోవ్ స్కూల్, న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంటర్‌లో 150, గ్రీన్‌గ్రోవ్ లో169, న్యూ లిటిల్ ఫ్లవర్ సెంటర్‌లో 269 విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెంట్, ఒక డిపార్ట్‌మెంటల్ అధికారి ఉండగా మూడు కేంద్రాలకు కలిపి 29 మంది ఇన్విజిలేటర్లు పరీక్షలను నిర్వహించనున్నారు. కాగా నేరడ, ఎలికట్టె గ్రామాలలోని పది విద్యార్థులు సమీపంలోని నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల పరీక్ష కేంద్రంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే పరీక్షలు రాయనున్నారు. ఈ వార్షిక పరీక్షలకు 5 నిమిషాలు విద్యార్థులు ఆలస్యంగా వచ్చినా పరీక్ష హాలు లోకి అనుమతినివ్వనున్నారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం జరుగకుండా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రతి సెంటర్‌లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర బిఎన్ఎస్ఎస్ చట్టం ప్రకారం 163వ సెక్షన్ విధించడం జరుగు తుంది. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



**45 నిమిషాల ముందే పరీక్ష కేంద్రంలోకి అనుమతిః ఎంఈఓ పి సైదానాయక్**

పది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి 45 నిమిషాల ముందే అనుమతి ఇస్తామని మండల విద్యాశాఖాధికారి పానుగోతు సైదానాయక్ తెలిపారు. పరీక్షలకు అవసరమైన హాల్ టికెట్, పెన్సిల్, పెన్ను, పరీక్ష ప్యాడ్ తప్పని సరిగా తీసుకెళ్ళాలని, ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి ఉండదని అన్నారు. విద్యార్థులకు గతంలో మాదిరిగా ప్రధాన జవాబు పత్రం, అదనపు జవాబు పత్రాలు కాకుండా వాటి స్థానంలో 24 పేజీల బుక్‌లెట్ జవాడు పత్రంగా ఇవ్వడం జరుగుతుందని, దానిపై క్యూఆర్ కోడ్ ముద్రించబడి ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు పూర్తి చేసుకుని మంచి ఉత్తీర్ణత సాధించాలని సైదానాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## పాత బకాయిలు మార్చి 31 లోగా చెల్లించుకోవాలి

**ప్రజాపక్షం/మర్రిగూడ:** శివన్నగూడ రైతు సేవా సహకార పరిమిత సంఘం 61వ సర్వసభ్య సమావేశము గురువారం సంఘం కార్యాలయంలో జరిగింది.. సంఘం చైర్మన్ బాలం నరసింహ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ఉన్న బకాయిలను మార్చి 31 లోగా చెల్లించుకోవాలని సభ్యత్వం ఉన్న రైతులు మొత్తము3659. మంది రైతులు ఉన్నారని అప్పు తీసుకున్న రైతులు 246. మంది రైతులు ఉన్నారు అప్పులు రెండు కోట్ల 30 లక్షలు అని. ఒక కోటి 42 లక్షలు మాఫీ వచ్చిందన్నారు. సంఘానికి వ్యవసాయ భూమి 18 ఎకరాలు ఉండగా ఈరోజు రైతుల సమక్షంలో కవులు వేలం పాటలు మూడు లక్షల 50,000 సంవత్సరానికి పంగ పర్వతాలు వేలం పాట లో దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, రంగినేని యాదగిరిరావు, పొగాకు నరసింహ, వంగాల రవీందర్ రెడ్డి, తోటకూరి ఎల్లమ్మ, మాతంగి నరసింహ, కారింగు రాములు, మేతర్ యాదయ్య, రైతులు పాల్గొన్నారు.

## ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ (నకిరేకల్) :** ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తే పరీక్షల్లో సులువుగా విజయం సాధించవచ్చునని నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య అన్నారు. బుధవారం పాఠశాలలో జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం హాల్ టికెట్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పదవ తరగతి తరువాత కూడా విద్యార్థులు స్వీయ క్రమశిక్షణతో కృషిచేసి జీవితంలో ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న, పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు, డాక్టర్ సాగర్ల సత్తయ్య, నర్రా వెంకటరెడ్డి, లొట్లపల్లి కోటయ్య, నూకల జానయ్య తదితరులు పాల్గొన్నారు.



## బిసి రిజర్వేషన్ పెంపుపై హర్షం

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి బిసి రిజర్వేషన్ పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీ బిల్లు పై సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పబ్బు ఉపేందర్ బోస్, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు, మార్కెట్ డైరెక్టర్ దానయ్య, బత్తిని లింగయ్య, రాచమల్ల తిరుపతయ్య, పబ్బు సురేందర్, కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ్, ఏమే లింగస్వామి, బత్తిని రవి, మాజీ ఎంపిటిసి మల్లేశం పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి




**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** విద్యార్థులకు పదో తరగతి పరీక్షలు ఎంతో కీలకమని, ప్రతి విద్యార్థి తమ సత్తా చాటాల్సిన సమయం ఆసన్నమైందని, మంచి ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. గురువారం నల్లగొండలోని పానగల్లు ఛాయా సోమేశ్వరాలయంలో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో డిఈఓ పాల్గొని మహాశివునికి అభిషేకాలు చేసి, పూజలు నిర్వహించారు. అనంతరం విద్యాసంస్థల వ్యవహర్తలకు, విద్యార్థులకు హాల్ టికెట్లను పంపిణీ చేసి మాట్లాడుతూ పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికావుదదని, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పదో తరగతి ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జి.వి. రావు,కోశాధికారి మట్ట చెన్నయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులు యానాల ప్రభాకర్ రెడ్డి, గంట్ల అనంతరెడ్డి, ట్రస్మా దేవరకొండ డివిజన్ అధ్యక్షులు రామకృష్ణ, నల్లగొండ టౌన్ అధ్యక్షులు అజీజ్, శిరంశెట్టి శ్రీధర్ బాబు, చింతపల్లి మండల అధ్యక్షులు మట్ట అంజయ్య గౌడ్, శంబులింగా రెడ్డి, అశోక్, తిరుమల్ రెడ్డి, హాలియా శ్రీనివాస్, పొట్లపల్లి గిరిధర్ గౌడ్, శాంతినికేతన్ శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, రవీందర్, కన్నయ్య, నరసింహ, లెంకల లక్ష్మి, అశోక్, లింగస్వామి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేత



**ప్రజాపక్షం/ నాంపల్లి:** మండల పరిధిలోని పెద్దాపురం గ్రామంలోని మోడల్ స్కూల్, మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన టాలెంట్ టెస్టు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షీల్డ్ లు, ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో మార్పు తీసుకురావాలంటే కేవలం విద్యా ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఆంజనేయులు, మహిళా టీచర్లు, సంఘం నాయకులు ధనంజీ, సందీప్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండల పరిధిలో మానాయికుంట గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే మందుల సామేలు ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి, మహిళా అధ్యక్షురాలు బొమ్మగాని అంజమ్మ, అధికారులు పాల్గొన్నారు.



## వీరనారి సావిత్రిబాయి ఫూలే



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** స్త్రీలకు విద్య నిషేధించిన అరోజుల్లో జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రిబాయి పూలే కు విద్యాబుద్ధులు నేర్పించి 50 పాఠశాల నెలకొల్పి వారు మహిళలో కాన్ని వెలుగు నింపడం కోసం ప్రయత్నం చేసిన గొప్ప దంపతులని బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణలు వారి సేవలను కొనియాడారు. గురువారం సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని గడియారం వద్ద మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సింగం లక్ష్మి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు సమాజంలో అస్పృశ్యతని ఉన్నటువంటి మూఢనమ్మకాలని అటువంటి నాయకురాలు సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని పార్లమెంట్లో అసెంబ్లీలో పెట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు మున్నాస ప్రసన్న ,రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ,కూరేళ్ల విజయకుమార్ ,జేరిపోతుల రమేష్ గౌడ్ ,పుట్ట వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

## జనగాం పాండ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జనగాం పాండ జన్మదిన వేడుకలు భువనగిరిలోని గెస్ట్ హౌస్‌లో అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పెద్దలు జిల్లా నాయకులు మండల నాయకులు భువనగిరి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్, టౌన్ ప్రెసిడెంట్ ఏ.కిరణ్, భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, ఓం ప్రకాష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సందెల సుధాకర్ ఉన్నారు.

# ఎంఎల్‌సి నెల్లికంటి సత్యంను సన్మానించిన సిపిఐ నాయకులు



**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా చందంపేట మండలం ఎంఎల్‌ఏ కోటా ఎంఎల్‌సిగా ఏకగ్రీవంగా కామ్రేడ్ నెల్లికంటి సత్యం ఎన్నిక కావడం పట్ల సిపిఐ పార్టీ చందంపేట మండల కార్యదర్శి ఉప్పునూతల వెంకటయ్య అభినందనలు తెలిపారు. గురువారం దేవరకొండలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభ సందర్భంగా ఎంఎల్‌సి నెల్లి కంటి సత్యంకు చందంపేట మండల నాయకులు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈకార్యక్రమంలో సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎంఎల్‌ఏ పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు పల్లా దేవేందర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, వెంగలయ్య, మహేష్, కిష్టయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/డిండి;** ఎంఎల్‌ఏ కోటా సిపిఐ ఎంఎల్‌సిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నెల్లికంటి సత్యంకు గురువారం దేవరకొండ సిపిఐ పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎంఎల్‌సి నెల్లికంటి సత్యంను సిపిఐ డిండి మండల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎంఎల్‌ఏ పల్లా వెంకట్‌రెడ్డి, మాజీ ఎంఎల్‌ఏ ఉజ్జిని యాదగిరిరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి పాల్గొనగా సన్మానించిన వారిలో జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి కనకాచారి, సహాయ కార్యదర్శులు శైలేష్, విజేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు రవీంద్రశర్మ, లచ్చయ్య, హుస్సేన్, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, శ్రీనయ్య, నారయ్య, శాఖ కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, చక్రి, రాములు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** ఏళ్ల తరబడి పోరాటాలు చేస్తున్న సిపిఐ కి రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో అరుదైన గౌరవం దక్కిందని నార్కట్ పల్లి సిపిఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకరయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఇటీవల ఎంఎల్‌ఏ లకోటాలో ఎంఎల్‌సి గా ఎన్నుకోబడిన జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి లోడంగి శ్రవణ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంపటి శ్రీనివాస్,స్వామి, శ్రీను, మల్లేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/దామరచర్ల :** భారత కమ్యూనిస్టు పార్టీ పేదల రైతుల కార్మికుల పక్షాన నిరంతరం పోరాడి వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అని మండల కార్యదర్శి ధీరావత్ లింగా నాయక్ అన్నారు. గురువారం నల్లగొండ



సిపిఐ కార్యాలయంలో జరిగిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సన్మాన సభలో దామరచర్ల సిపిఐ మండల కార్యదర్శి ధీరావత్ లింగా నాయక్ పూలమాలవేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల సిపిఐ సహ కారదర్శులు పోలేపల్లి ఉదయ్ కుమార్, ధీరావత్ శాంత, జమ్ముల కోటయ్య, పేరుపొంగు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

**ప్రజాపక్షం/వేములపల్లి:**ఎమ్మెల్సీగా ఏకీగ్రీవంగా ఎన్నికైన భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లి కంటే సత్యం ను వేములపల్లి సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి ఆద్వర్యంలో శాలువతో సత్కరించారు, ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కమిటీ సభ్యులు జడ భీమయ్య,బసక పరమేష్ ,పాల్వాయి సుధాకర్ ,పెద్దపంగా ఆనందం తదితరులు ఉన్నారు.





## శ్వాస మీద ధ్యాసపై అవగాహన

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ పట్టణంలోని ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులతో గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మెడిటేషన్ కార్యక్రమంలో ఏఎస్పి పి. మౌనిక ఐపిఎస్ మాట్లాడుతూ చిన్నారులు మానసిక ఒత్తిడిని జయించడం కోసం ప్రతినిత్యం మెడిటేషన్ కొనసాగించాలని అందుకోసం పాఠశాలల్లో సైతం తరగతులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ మెడిటేషన్ కార్యక్రమంలో సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ నరసింహులు, ఎస్ఐలు కోటేష్, సతీష్, కొండమల్లేపల్లి రామ్మూర్తి, దేవరకొండ ఎంఈవో మాతృనాయక్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం




**ప్రజాపక్షం/వలిగొండ :** భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్, అటల్ బిహారీ వాజపేయి శతజయంతి ఉత్సవాల సంబంధించి వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి హాజరై మాట్లాడుతూ దేశంలో ఒకేసారి అన్ని ఎన్నికలు నిర్వహించడం ద్వారా ప్రజల పైన చాలా ఆర్థిక భారాన్ని తగ్గించవచ్చు అని, అదే విధంగా ప్రభుత్వాలు ప్రజలకు అందించే సంక్షేమ ఫలాలు ఎలాంటి అవరోధాలు లేకుండా అందించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అటల్ శతజయంతి జిల్లా కన్వీనర్ కొప్పుల యాదిరెడ్డి, వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కో కన్వీనర్ మంద నరసింహ, అటల్ శతజయంతి మండల కన్వీనర్ లోడే లింగస్వామి, మాజీ ఉపసర్పంచ్ మైసొల్ల మచ్చగిరి జిల్లా నాయకులు కందుల తానేష ,బచ్చు శ్రీనివాస్, మండల నాయకులు డోగి పర్తి సంతోష్, అప్పిశెట్టి సంతోష్, ఎదురుగట్ల వెంకటేశం, మందుల నాగరాజు, యువమోర్చా నాయకులు బుంగమట్లమహేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే న్యాయం

**ప్రజాపక్షం/ మునుగోడు:** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని కుల వర్గాలకు సమన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు అన్నారు. ఎస్‌సి వర్గీకరణ,బిసి కుల గణన అసెంబ్లీలో ఆమోదం తెలిపిన సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,దోటి నారాయణ, మిర్యాల వెంకన్న,మాధగోని రాజేష్ గౌడ్, పందుల భాస్కర్,జిట్టగోని యాదయ్య,పాల్వాయి జితేందర్, సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పరీక్ష ప్యాడులు పంపిణీ



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాల లోని పదవ తరగతి చదువుతున్న 72 మంది విద్యార్థులకు బడిబాట కార్యక్రమంలో భాగంగా మోటకొండూర్ ఎంపీడీవో ఇందిరా ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి, పిఈటి నవనీత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గ్రామ కార్యదర్శికి రోడ్డు ప్రమాదం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** మండలంలోని ఎల్లారెడ్డిగూడె గ్రామపంచాయతీ కార్యదర్శి రవిశంకర్ గురువారం ఉదయం విధులకు హాజరైనందుకు నల్లగొండ నుంచి ఎల్లారెడ్డిగూడెంకు బైక్ పై వస్తున్నగా మార్గ మధ్యలో మాత్మ గాంధీ యూనివర్సిటీ సమీపాన గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి బైకు ఢీకొట్టడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. మీపాన ఉన్న వ్యక్తులు గమనించి చికిత్స నిమిత్తం నల్లగొండలోని నవ్య హాస్పిటల్ కి తరలించారు. ప్రస్తుతం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. వీరిని మండల ప్రత్యేక అధికారి చరిత ఎంపిడిఓ ఉమేష్ ,ఎంపీ ఓ సుధాకర్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎల్లారెడ్డిగూడెం మాజీ ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, తోటి పంచాయతీ కార్యదర్శులు పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేసిశారు.

## పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ




**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న నిరుపేద ముస్లిం కుటుంబాలకు మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ సౌజన్యంతో రెండవ రోజైన గురువారం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఇంతియాజ్ అహ్మద్, ఇస్తియాక్ అహ్మద్‌ల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ఇస్లాంపూర మసీదు వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సయ్యద్ రఫీఖ్ అహ్మద్, కామ్రాన్ హుస్సేన్, ఎండీ గయాజ్ అహ్మద్ ఎండీ.మోఖ్తార్ అహ్మద్, ఆదిల్ షకీల్, రిదా మరియం కాఏ రా నాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్ల పనులు ప్రారంభం



**ప్రజా పక్షం/తిరుమలగిరి సాగర్:** మండలంలోని రంగుండ్ల గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే నిధుల నుండి ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణ నాయక్ , మాజీ ఎంపిపి ఆంగోత్ భగవాన్ నాయక్ లు భూమి పూజ చేసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తండాలలో సిసి రోడ్ పనులు తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ యాదవ్ , ఆంగోత్ గోపాల్ నాయక్, జిల్లా జనరల్ సెక్రెటరీ ధరావత్ హరి నాయక్, నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రెటరీ ఆంగోత్ నరేష్ నాయక్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు లాలునాయక్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం




**ప్రజాపక్షం/మోటకొండూర్ :** ముత్తిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులు మండల కేంద్రంలో జరిగే బోర్డు ఎగ్జామినేషన్స్ రాయడానికి వచ్చి పోయే ఖర్చుల కోసం ముత్తిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ ఆడెపు విజయ రూ.2000 ఆర్థిక సాయం ప్రధానోపాధ్యాయుడు గఫార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆడెపు విజయను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం శాలువాలతో సన్మానించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను కలిసిన యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు

**ప్రజాపక్షం /నార్కట్‌పల్లి :** సూర్యాపేట జిల్లా పర్యటనకు వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మహాత్మాగాంధీ యూనివర్సిటీ బి ఆర్ ఎస్ వి విద్యార్థి నాయకుడు వాడపల్లి నవీన్ మర్యాదపూర్వకంగా నార్కట్ పల్లి వద్ద కలిశారు.ఇటీవల తన హాస్టల్ అడ్మిషన్ రద్దు చేసిన నేపథ్యంలో కేటీఆర్ కు వివరించగా తన దృష్టిలో ఉందని పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని న్యాయపోరానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు.